TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 56 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శుక్రవారం.19.09.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

# సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపులు




న్యూఢిల్లీ.అమృత్ తెలంగాణ: ఓటు చోరీ అంశంపై కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ వెనక్కి తగ్గటం లేదు. ఓటర్ల పేర్ల తొలగింపు ప్రజాస్వామ్యంపై పడిన అణుబాంబు అని ఆయన అన్నారు. ఎన్నికల సంఘం(ఈసీ) ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందంటూ ఘాటైన వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు. అంతేకాదు.. ఓటర్ల జాబితా నుంచి అక్రమంగా తొలగించబడిన వ్యక్తులను ఆయన మీడియా ముందుకు తీసుకొచ్చారు. గురువారంనాడిక్కడ ఇందిరాభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడారు. ఇది కేవలం ఓట్ల జాబితా సమస్య కాదనీ, లక్షలాది మంది ఓటర్ల హక్కులపై జరుగుతున్న కుట్రగా అభివర్ణించారు. ఎన్నికల ప్రక్రియలో తేడాలు, అక్రమాలు సరిచేయాల్సిన సమయం వచ్చిందనీ, ఈ చీకటి రాజకీయం గురించి ప్రజలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు.

వివిధ రాష్ట్రాల్లో ఓట్ల తొలగింపు

కర్నాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, హర్యానా, బీహార్‌ల్లో ఓట్ల తొలగించారని ఆయన అన్నారు. ఒక్క కర్నాటకలోని ఆలంద్ నియోజకవర్గంలో 6,018 ఓట్లను నకిలీ లాగిన్, ఫోన్ నెంబర్లను ఉపయోగించి తొలగించారని తెలిపారు. 14 నిమిషాల్లో 12 మంది ఓటర్లను తొలగించారని ఆరోపించిన సూర్యకంత్ అనే వ్యక్తిని రాహుల్ గాంధీ ఉదహరించారు. "తొలగించిన" ఓటర్లలో ఒకరైన బాబిటా చౌదరిని ఆయన వేదికపైకి తీసుకువచ్చారు. నాగరాజ్ అనే వ్యక్తి ఉదయం 4:07 వద్ద కేవలం 38 సెకన్లలో రెండు డిలెట్ అప్లికేషన్లు నింపాడని ఆరోపించారు. ఇది "మానవీయంగా అసాధ్యం" అని రాహుల్ గాంధీ అన్నారు. రాహుల్ గాంధీ మహారాష్ట్రకు చెందిన రాజురా అసెంబ్లీలో నకిలీ ఓటర్ల చేర్పులను వివరించారు. విచిత్రమైన ఎంట్రీలతో ఈ ఓటర్ల చేర్పులు జరిగాయని అన్నారు. అందులో ఒకటి ఓటరు పేరు:"వైయూహెచ్ యూక్యూజేజేడబ్ల్యూ", చిరునామా : "షష్టి, షష్టి" అని రాహుల్ గాంధీ ఉదహరించారు. ఈ ప్రక్రియలో దుండగులు సాఫ్ట్‌వేర్‌ను హైజాక్ చేశారని తెలిపారు. నకిలీ అప్లికేషన్‌లు, తప్పుడు ఫోన్ నంబర్లు ఉపయోగించి ఓట్ల తొలగింపునకు అప్ప్లై చేశారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే అవకాశమున్న బూత్‌లను లక్ష్యంగా చేసుకుని ఈ ఓట్ల తొలగింపు జరిగిందని రాహుల్ గాంధీ అన్నారు. ఈ చర్యలు తమ పార్టీని బలహీనపరచడానికి జరిగాయని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాదు ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ అలాంటి ప్రజాస్వామ్య విధ్వంసకులను రక్షిస్తున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు.

ఓట్ల మోసంపై వంద శాతం ఆధారాలు

ఓట్ల మోసంపై వంద శాతం ఆధారాలున్నాయని ఆయన అన్నారు. కర్నాటకలో ఓట్ల మోసం జరిగిందని ఆరోపిస్తూ కొన్ని ఆధారాలను రాహుల్ గాంధీ చూపించారు. కాంగ్రెస్ ఆధిక్యంలో ఉన్న బూత్‌లలో ఈ మోసం జరిగిందని, గోదాబారు పేరుతో ఫేక్ లాగిన్ ఉపయోగించి 12 ఓట్లను తొలగించే ప్రయత్నం జరిగిందని ఆయన తెలిపారు. ఓట్ల తొలగింపు కోసం ఆటోమేటెడ్ ప్రోగ్రామ్ ఉపయోగించారని, ప్రతి బూత్‌లో మొదటి ఓటరును దరఖాస్తుదారుగా చూపేలా చేశారని వెల్లడించారు. ఎక్కువ ఓట్లు తొలగించిన టాప్ 10 బూత్‌లన్నీ కాంగ్రెస్ పార్టీ బలమైన ప్రాంతాల్లో ఉన్న చోటనే జరిగాయని రాహుల్ తెలిపారు.

ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు

మహారాష్ట్ర, కర్నాటక, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో పెద్దఎత్తున ఓటర్లను జాబితా నుంచి తొలగించారని రాహుల్ గాంధీ విమర్శించారు. ఈ తొలగింపులు వ్యక్తుల ద్వారా కాకుండా, ఓ సాఫ్ట్‌వేర్ ఉపయోగించి జరిగిందన్నారు. ప్రతి బూత్‌లో మొదటి పేరును ఆ ఆటోమేటెడ్ ప్రోగ్రాం తీసుకుని తొలగించేలా రూపొందించారని తెలిపారు. అంతేకాకుండా ఈ ప్రక్రియలో రాష్ట్రానికి చెందినవారు కాకుండా ఇతర ప్రాంతాల ఫోన్లు ఉపయోగించి ఓటీపీలతో అప్లికేషన్లు దాఖలు చేసినట్టు ఆయన ఆరోపించారు. వీటి గురించి కర్నాటకలో సీఐడీ ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఈసీకి తెలిపినా పట్టించుకోలేదన్నారు. ఓట్ల తొలగింపునకు సంబంధించి 18 సార్లు ఈసీని కోరినప్పటికి శ్రద్ధ వహించలేదని చెప్పారు.

ఓటీపీల సమాచారం విడుదల చేయాలి

ఈ మొత్తం వ్యవహారం చిన్న స్థాయిలో కాకుండా, పెద్ద ఎత్తున జరిగిందని రాహుల్ గాంధీ అన్నారు. ఈ తొలగింపులపై ఎన్నికల సంఘం స్పందించకపోతే, అది ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే వారిని కాపాడుతున్నట్టు అవుతుందని ఆయన హెచ్చరించారు. ఈసీ ఒక వారంలోపు తీసివేసిన ఓటర్ల వివరాలు, వాటికి ఉపయోగించిన ఫోన్లు, ఓటీపీల సమాచారం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే ఇది మరోసారి ఓట్ల చోరీకి నిదర్శనమవుతుందని రాహుల్ గాంధీ అన్నారు.

'రాహుల్‌లో నిరాశ పెరుగుతోంది'

బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ కూడా రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై స్పందించారు. రాహుల్ గాంధీలో నిరాశ నిరంతరం పెరుగుతోందన్నారు. రాజకీయ ఆరోపణలను తన ఆభరణంగా రాహుల్ మార్చుకున్నారని వ్యాఖ్యానించారు. సీఈసీపై చేసిన ఆరోపణలను నిరూపించాలని ప్రశ్నించినప్పుడల్లా.. ఆయన వెనుదిరిగి పారిపోతున్నారని తెలిపారు. ఆరోపణల నేపథ్యంలో అఫిడవిట్ ఇవ్వాలని ఈసీ అడిగితే.. రాహుల్ వెనక్కి తగ్గుతారన్నారు.

# ప్రభుత్వ సలహాదారుడిగా ఎన్‌వీఎస్ రెడ్డి నియామకం



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: మెట్రో ఎండీగా సుదీర్ఘకాలం పనిచేసిన ఎన్‌వీఎస్ రెడ్డిని ప్రభుత్వ సలహాదారుడిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియమించారు. ఆయన స్థానంలో హెచ్ఎండీఏ కమిషనర్‌గా పనిచేస్తున్న ఐఏఎస్ అధికారి సర్ఫరాజ్ అహ్మద్ కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఎన్వీఎస్ రెడ్డి అర్బన్ ట్రాన్స్ పోర్ట్ సలహాదారుడిగా రెండు సంవత్సరాల పాటు బాధ్యతలు నిర్వర్తించనున్నారు. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశాలు జారీ చేశారు. ఎన్వీఎస్ రెడ్డి మెట్రో ఎండీగా సుదీర్ఘకాలంగా పనిచేస్తున్నారు. ఆయన ఎండీగా పదవీ కాలం ఈనెలాఖరుతో ముగియనుంది.

# ఏపీ లిక్కర్ స్కాం..పోలీస్ కస్టడీకి ఎంపీ మిథున్ రెడ్డి



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టిస్తోన్న ఏపీ లిక్కర్ స్కాం కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ మిథున్ రెడ్డిని పోలీస్ కస్టడీకి ఇస్తూ విజయవాడలోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం గురువారం ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని ఐదు రోజులు కస్టడీకి ఇవ్వాలని కోరుతూ సిట్ ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అయితే, సిట్ పిటిషన్‌పై నేడు ఏసిబి హైకోర్టు విచారణ చేపట్టింది. మిథున్‌రెడ్డిని రెండు రోజుల పాటు కస్టడీకి ఇస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో రెండు రోజుల పాటు అంటే ఈ నెల 19, 20 తేదీల్లో రెండు రోజులు కస్టడీలోకి తీసుకోనున్నారు. ఇక, ఏసీబీ కోర్టు ఆదేశాల మేరకు రేపు అనగా సెప్టెంబర్ 19న ఉదయం 8 గంటలకు మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు కస్టడీలోకి తీసుకోనున్నారు. రెండు రోజుల పాటు ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు మిథున్ రెడ్డిని విచారించనున్నారు.

# నిజమైన లౌకికవాదాన్ని విశ్వసిస్తా




న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: అన్ని మతాల పట్ల తనకు నమ్మకముందని, అన్ని ఆరాధనా స్థలాలను సందర్శిస్తానని, నిజమైన లౌకికవాదంలో తనకు ప్రగాఢమైన విశ్వాసముందని సుప్రీం చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయ్ స్పష్టం చేశారు. ధ్వంసమైన విష్ణుమూర్తి విగ్రహంపై తాను చేసిన వ్యాఖ్యలపై సామాజిక మాధ్యమాల్లో తీవ్ర నిరసనలు, ఖండనలు వెల్లువెత్తుతున్న తరుణంలో 48గంటల తర్వాత గవాయ్ గురువారం తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు. "నేను చేసిన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో ఎలాచిత్రీకరించబడుతున్నాయో ఒకరు నాతో చెప్పారు. నేను అన్ని మతాలను నమ్ముతాను, అన్నింటినీ గౌరవిస్తాను." అని చీఫ్ జస్టిస్ గవాయ్ కోర్టు గదిలో చెప్పారు. అక్కడే వున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ, చీఫ్ జస్టిస్ తనకు దశాబ్ద కాలం నుంచి తెలుసునని, ఆలయాలతో సహా అన్ని ఆరాధనా స్థలాల్లోనూ పర్యటించడం కూడా తనకు తెలుసునని చెప్పారు. దర్గాలు, గురుద్వారాలు కూడా సందర్శించానని, తనకు నిజమైన లౌకికవాదం పట్ల నమ్మకముందని పునరుద్ఘాటించారు. తాను చేసిన వ్యాఖ్యలు సందర్భానుసారం అర్థం చేసుకోకుండా అపార్థం చేసుకున్నారని, అందుకే ఈ సమస్య తలెత్తిందని చెప్పారు. అయినా భారత పురావస్తు శాఖ (ఏఎస్ఐ) ఆధ్వర్యంలో గల కట్టడాల పరిధిలోని వాటిపై తామెలా ఆదేశాలు జారీ చేయగలమని ఆయన ఎదురు ప్రశ్నించారు. వక్ఫ్‌కేసు ఇంకా తన మనస్సులో మెదులుతున్నసమయంలోనే ఈ పిటిషన్ విచారణకు వచ్చిందని చెప్పారు. మధ్యప్రదేశ్‌లోని జావరి ఆలయంలో ఏడు అడుగుల విష్ణుమూర్తి విగ్రహాన్ని పునర్నిర్మించాలని లేదా మార్చాలని లేదా పునరుద్ధరించాలని కోరతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ నెల 16న చీఫ్ జస్టిస్ గవాయ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఆ ఆలయం యునెస్కో ప్రపంచ వారసత్వ సంపద జాబితాలో వుంది.

# ఇంజినీరింగ్ ఫీజుల పెంపు!




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో ఇంజినీరింగ్ విద్యార్థులకు ప్రస్తుత విద్యాసంవత్సరం (2025-26)లో పాత ఫీజులుంటాయా?, కొత్త ఫీజులు అమల్లోకి వస్తాయా?అన్న సందిగ్ధానికి తెరపడే అవకాశమున్నది. కొత్త ఫీజులను ఖరారు చేసి వాటిని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలిసింది. ప్రస్తుత విద్యాసంవత్సరం నుంచే అమలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నది. ఇంజినీరింగ్ ఫీజుల ఖరారుపై తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్ఆర్సీ) కసరత్తు చివరి దశకు వచ్చింది. గురువారం టీఏఎఫ్ఆర్సీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈనెల 22 లేదా 24న మరోసారి సమావేశమై నివేదికను రూపొందించి ప్రభుత్వ పరిశీలనకు పంపించే అవకాశమున్నది. ఆ తర్వాత టీఏఎఫ్ఆర్సీ, విద్యాశాఖ హైకోర్టులో కౌంటర్ దాఖలు చేయనున్నాయి. అయితే ఇంజినీరింగ్ ఫీజుల పెంపునకే టీఏఎఫ్ఆర్సీ మొగ్గు చూపుతున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఇంజినీరింగ్ విద్యార్థులకు కొత్త ఫీజులే అమల్లోకి వస్తాయని తెలుస్తున్నది. గత విద్యాసంవత్సరంలో ఉన్న పాత ఫీజులనే ప్రస్తుత విద్యాసంవత్సరంలోనూ కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఆ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ కొన్ని ఇంజినీరింగ్ కాలేజీ యాజమాన్యాలు హైకోర్టును ఆశ్రయించాయి. పాత ఫీజులు కాకుండా టీఏఎఫ్ఆర్సీ అంగీకరించిన ఫీజులను కాలేజీలకు ఖరారు చేయాలని విజ్ఞప్తి చేశాయి. దీనిపై విచారణ జరుగుతున్నది. హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా టీఏఎఫ్ఆర్సీ ఇంజినీరింగ్ ఫీజులను ఖరారు చేసి అమలు చేయనుంది.

అయితే చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీబీఐటీ), మహాత్మాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంజీఐటీ) యాజమాన్యాలు హైకోర్టును ఆశ్రయించాయి. టీఏఎఫ్ఆర్సీ ఖరారు చేసినట్టుగా సీబీఐటీకి రూ. 2.23 లక్షలు, ఎంజీఐటీకి రూ.రెండు లక్షలు వసూలు చేసుకునేందుకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. గత విద్యాసంవత్సరంలో సీబీఐటీ ఫీజు రూ. 1.65 లక్షలు, ఎంజీఐటీ ఫీజు రూ. 1.60 లక్షలు ఉన్నది. ఆ తర్వాత మరికొన్ని కాలేజీలు హైకోర్టును ఆశ్రయించాయి. వాటిపై విచారణ కొనసాగుతున్నది. రాష్ట్రంలో ఇంజినీరింగ్, ఫార్మసీ కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎప్‌సెట్ కౌన్సెలింగ్‌లో 180 ఇంజినీరింగ్ కాలేజీల్లో కన్వీనర్ కోటాలో 90,246 సీట్లుంటే 76,793 మంది చేరారు. 13,453 సీట్లు మిగిలాయి. పాత ఫీజు కట్టాలా?, వద్దా?అనే దానిపై విద్యార్థుల్లో కొంత ఆందోళన ఉన్నది. దానిపై ఈనెలలోనే స్పష్టత వచ్చే అవకాశమున్నది. రాష్ట్రంలో ఎప్‌సెట్‌లో పది వేలలోపు ర్యాంకుతోపాటు ఎస్సీ,ఎస్టీ, ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఇంటర్ చదివిన విద్యార్థులకు పూర్తిగా ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం వర్తిస్తుంది. ఆ ఫీజుల మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుంది. ఇంకోవైపు ఇంజినీరింగ్ సహా వృత్తి విద్యా కాలేజీల ఫీజుల నిర్ధారణకు సంబంధించి ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి చైర్మెన్‌గా అధికారుల కమిటీని ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. ఆ కమిటీ పలుమార్లు సమావేశమై 2025-28 బ్లాక్ పీరియెడ్ ఫీజులకు సంబంధించి అనేక అంశాలపై చర్చించి నివేదికను సమర్పించింది. పలు సిఫారసులను చేసింది. వాటి ఆధారంగా టీఏఎఫ్ఆర్సీ కాలేజీలతో తిరిగి సంప్రదింపులు జరిపి ఫీజుల ఖరారుపై కసరత్తు చేస్తున్నది.

# ఎయిరిండియా ప్రమాద ఘటనలో బోయింగ్‌పై అమెరికాలో దావా



న్యూయార్క్ :అమృత్ తెలంగాణ: అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదం ఘటనలో మతులకు సంబంధించిన నాలుగు కుటుంబాలు విమాన తయారీ సంస్థ బోయింగ్‌పై అమెరికాలో దావా వేశాయి. ఈ పిటిషన్‌లో విడిభాగాల తయారీ సంస్థ హనీవెల్ పేరును కూడా చేర్చాయి. ఈ మేరకు ఆ కుటుంబాలు దాఖలు చేసిన ఈ దావాలో.. ఇంధన స్విచ్‌లు లోపభూయిష్టంగా ఉండటం వల్లే ప్రమాదం జరిగిందని ఆరోపించాయి. 787 డ్రీమ్‌లైనర్ విమానం డిజైన్, దాని విడిభాగాల అభివృద్ధి సమయంలోనే లోపాలు వారికి తెలుసని.. అయినా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోలేదని పేర్కొన్నాయి. 'ఇంధన సరఫరా, విమాన థ్రస్ట్ నియంత్రణకు సంబంధించిన డిజైన్‌లో లోపం ఉంది' అని బాధిత కుటుంబాలు ఆరోపించాయి. అంతేకాక.. అకస్మాత్తుగా వచ్చిపడే ప్రమాదాలను నిలువరించేందుకు ఆ రెండు సంస్థలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోలేదని తెలిపాయి. స్విచ్‌లకు తనిఖీలు, మరమ్మతులు అవసరమని విమానాయాన సంస్థలను హెచ్చరించలే దని పేర్కొన్నాయి. వాటిని రీప్లేస్ చేసేందుకు అవసరమయ్యే విడిభాగాలను పంపించడం లో కూడా ఈ రెండు కంపెనీలు విఫలమైనట్టు తెలిపాయి. ఈ పిటిషన్‌పై బోయింగ్, హనీవెల్ సంస్థలు ఇప్పటి వరకు స్పందించలేదు. అహ్మదాబాద్ నుంచి జూన్ 12న లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా డ్రీమ్‌లైనర్ విమానం.. టేకాఫ్ అయిన కొన్ని క్షణాల్లోనే కుప్పకూలిన సంగతి తెలిసిందే. ఘటన సమయంలో విమానంలో 242 మంది ఉండగా.. ఒకేఒక్క వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డారు. ఇంజిన్లకు ఇంధన సరఫరా నిలిచిపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో తన ప్రాథమిక నివేదికలో పేర్కొంది. అయితే, బోయింగ్ విమానాల్లో ఇంధన నియంత్రణ స్విచ్‌లు సక్రమంగానే ఉన్నాయని యూఎస్ ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ఏఏ) చెబుతోంది.

# దసరా నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్



హాజరైన అధికారులు

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : జ్ఞాన సరస్వతి అమ్మవారి క్షేత్రం బాసరలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా ప్రజల అభ్యున్నతి కోసం అమ్మవారిని ప్రార్థించిన కలెక్టర్‌కు దేవస్థానం అర్చకులు ఆశీర్వచనం అందించి, సాంప్రదాయరీతిలో సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆలయ పరిసరాలను అధికారులు, పూజారులతో కలిసి పరిశీలించారు. దసరా నవరాత్రి ఉత్సవాలలో భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ముందస్తు ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని సూచించారు. క్యూ లైన్లు, వి ఐ పి క్యూ లైన్స్, అక్షరాభ్యాసం మండపాలు, దర్శనం, లడ్డు కౌంటర్లు, సీసీటీవీ కెమెరాలు, అన్నదానం, తాగునీరు, వసతి వంటి భక్తులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్, సెక్యూరిటీ, శానిటేషన్, ఆరోగ్య సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. లైటింగ్, పార్కింగ్, పూల అలంకరణ, పెయింటింగ్, నిరంతరం సానిటేషన్, మొబైల్ టాయిలెట్, వైద్య శిబిరం, పోలీస్ సెక్యూరిటీ, గోదావరి ఘాట్స్ వద్ద సౌకర్యాలు వంటి ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలని అన్ని శాఖలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. రహదారులను తక్షణం మరమ్మతులు చేయడంతో పాటు, ఫైర్ సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్, దసరా నవరాత్రి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

భక్తుల రద్దీ సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శరత్ పటాక్, ఏ ఎం సి చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, సబ్ కలెక్టర్, ఆలయ ప్రత్యేక అధికారి సంకేత్ కుమార్, ఆలయ ఈవో అంజని దేవి, డిపి ఓ శ్రీనివాస్, తహసిల్దార్ పవనచంద్రతో పోలీస్, ఫైర్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా జరగాలి : నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



సమావేశంలో మాట్లాడుతున్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి పత్తి కొనుగోళ్లు సాఫీగా జరిగేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ, మార్కెటింగ్, ప్రణాళిక శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా జరిగేలా అవసరమైనా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులకు మద్దతు ధర (MSP) కింద తగిన ధర లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం, చెల్లింపుల్లో పారదర్శకత పాటించాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. అలాగే పత్తి మార్కెటింగ్ సీజన్ 2025–26లో జిల్లా సగటు దిగుబడి అంచనాకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్టు కలెక్టర్ తెలిపారు. ఈ కమిటీ మండలాల వారీగా పత్తి సాగు విస్తీర్ణం, అంచనా ఉత్పత్తి వివరాలు సేకరించి వాస్తవికంగా సగటు దిగుబడిని లెక్కించనుందని తెలిపారు. రాష్ట్ర సగటు కంటే 10శాతం మించితే ప్రత్యేక ధ్రువీకరణతో మాత్రమే ఆమోదం ఉంటుందని స్పష్టం చేశారు.

రైతులు సహకరించి కొనుగోలు కేంద్రాలను సమర్ధవంతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. అనంతరం సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్)పై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, సిపిఓ జీవరత్నం, ఎడి మార్కెటింగ్ గజానన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, డిఎస్ఓ రాజేందర్, డిఎం సుధాకర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి స్ఫూర్తినిచ్చేలా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం నుండి మొదలుకొని మహాత్మ గాంధీ జయంతి అక్టోబర్ 2వ తేదీ వరకు బీజేపీ పార్టీ శ్రేణులు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సేవ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ లోని ఖానాపూర్ చెరువు కట్ట వద్ద బతుకమ్మ ఘాట్ లో గురువారం నిర్వహించిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీ శ్రేణులతో కలిసి బతుకమ్మ ఘాట్ వద్ద చెత్త చెదరని తొలగించారు. ఈ మేరకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రపంచమంతా సమర్థిస్తుందని అన్నారు. దేశ ప్రజలందరూ కోరుకున్న విధంగా ప్రపంచానికే భారతదేశ నాయకత్వం వహించాలనే విధంగా ప్రధాని మోదీ నేతృత్వంలో ఆ దిశగా దేశం పయనిస్తుందన్నారు. ఏక్కడ ఉన్న భారతదేశ ఆర్థిక వ్యవస్థ నరేంద్ర మోడీ నేతృత్వంలో మూడవ స్థానం దగ్గరలో ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పతంగి బ్రహ్మానంద్, నాయకులు గందే విజయ్. గందే కృష్ణ . జోగు రవి, రాజేష్, దినేష్ మాటోలియా, బోయర్ విజయ్. రాజేష్. ప్రవీణ్. వేద వ్యాస్ ముకున్ రావు అశోక్ రెడ్డి. నగేష్.తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అయిపోయింది... త్వరలో కాంగ్రెస్ ముగుస్తుంది ఎమ్మెల్యే పాయల్ శంకర్



బిజెపి పార్టీలోకి ఆహ్వానిస్తున్న అదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని, మరికొన్ని రోజుల్లో కాంగ్రెస్ పార్టీ పని సైతం ఐపోతోందని, అలాంటి పార్టీల నాయకుల గురించి మాట్లాడడం సమయం వృధా అని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. సాత్నాల మండలంలోని జామిని, జంగు గూడ గ్రామాల్లో గురువారం ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువురు ఎమ్మెల్యే సమక్షంలో బిబీజేపీ లో చేరారు, వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. రైతు చేనులో బోరుబావి తో పాటు కరెంటు, 90% సబ్సిడీతో ఫెన్సింగ్ నిర్మాణం చేయాలనేదే తన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు కరుణాకర్ రెడ్డి సుభాష్ రమేష్ రోహిదాస్ రాము మీరాబాయి రేణుకా బాయి ఆనంద్ రావు అశోక్ రెడ్డి ముకుందరావు తదితరులుగ్రామస్తులు పాల్గొన్నారు

# సమాజంలో విశ్వకర్మల పాత్ర వెలకట్ట లేనిది : ఎమ్మెల్యే పాయల్ శంకర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్




సమావేశానికి హాజరైన ప్రజలు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ప్రస్తుత సమాజంలో విశ్వకర్మ పాత్ర వెలకట్టలేనిది ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. భగవాన్ విశ్వకర్మ జయంతి వేడుకలను గురువారం విశ్వకర్మ మరాఠీ సంఘం ఆధ్వర్యంలో గోపాలకృష్ణ మఠంలో ఘనంగా నిర్వహించారు. అలాగే బ్రహ్మంగారి గుడి దగ్గర నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికైనా ఆయన ముఖ్యఅతిథి హాజరై విశ్వకర్మ విగ్రహానికి పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . ప్రపంచ నిర్మాణంలో విశ్వకర్మ పాత్ర ఏనలేదని పేర్కొన్నారు. కులస్తులంద ఐక్యంగా ఉంటేనే తమ హక్కులను సాధించుకోవచ్చని పేర్కొన్నారు.. జిల్లా కేంద్రంలో ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.. గోపాలకృష్ణ పీఠాధిపతి యోగానంద సరస్వతి మాట్లాడుతూ.. ప్రతిరోజు విశ్వకర్మను పూజిస్తే మోక్షం లభిస్తుంది అన్నారు. అదిలాబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిక్కాల దత్తు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాన్వె సంతోష్, ఏం దిలీప్, వివిధ మండలల కులస్తులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు..

# సీఎం సహాయనిధి ద్వారా అర్హులైన పేదలకు ఆర్థిక సహాయం అందుతుంది - ఆడే గజేందర్

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ నేరడిగొండ: ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కును గురువారం లబ్ధిదారునికి అందజేశారు. బోథ్ పట్టణ కేంద్రనికి చెందిన శారద ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ. 60,000/- విలువైన చెక్కును, లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ మాట్లాడుతూ సీఎం సహాయనిధి ద్వారా అర్హులైన పేదలకు ఆర్థిక సహాయం అందడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగవు తున్నాయని, ముఖ్యంగా వైద్య రంగంలో అందుబాటులో ఉన్న ఈ సేవలు అనేక కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్ లో చేరిన యువకులు

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

## రోజురోజుకూ కాళీ అవుతున్న అధికార కాంగ్రెస్ పార్టీ

## రానున్న రోజుల్లో గులాబీ జెండా రెపరెపలాడుతుంది



బి ఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ : ఇచ్చొడ మండలంలోని గేర్జామ్ గ్రామానికి చెందిన యువకులు కాంగ్రెస్ పార్టీ నుంచి ఈరోజు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యువకులు పెద్ది రవి, కత్తురి మహేందర్, శ్రీగద్దె శ్రీకార్, రాకేష్, గుర్రం శివ, ఉమేష్ యువకులు అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ యువకులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రానున్న రోజుల్లో యువకులదే భవిష్యత్తు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకటేష్, రవి, మనోహర్, గోవర్ధన్, గంగారాం, చంద్రమోహన్, సురేష్, శ్రీదర్, అనిల్, బోజన్న, దీపక్, శ్రీరాములు, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.


# యువత చేతిలో దేశ భవిష్యత్తు.





అమృత్ తెలంగాణ మెట్ పల్లి సెప్టెంబర్ 18: మెట్ పల్లి పట్టణంలోని ఐక్యుమైండ్స్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దేశ ప్రధాని నరేంద్రమోడీ జన్మదిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డా: రఘు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నరేంద్ర మోడీ చాయ్ వాలా నుండి దేశప్రధాని గా ఎదిగిన తీరు యువత అందరికి ఆదర్శం అని భారతదేశాన్నీ ప్రపంచ పటంలో సమున్నతంగా తీర్చిదిద్దే మన ప్రియతమ ప్రధాని మోడీ స్ఫూర్తితో యువత అందరూ గొప్ప లక్ష్యాలు ఏర్పరచుకొని వాటిని చేరుకోవాలని కోరారు,నైపుణ్య శిక్షణతో ముందుకు సాగాలని, యువత,విద్యార్థుల విషయంలో పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కూడా ఎల్లపుడు ముందు వుంటారు అని అందుకు నిదర్శనమే నవోదయ,కేంద్రీయ విద్యాలయాలు అని కొనియాడారు,అనంతరం విద్యార్థులకు ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా స్పోకెన్ ఇంగ్లీష్,ఇంటర్వ్యూ స్కిల్స్ పుస్తకాలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యుమైండ్స్ సీఈవో యాసీన్,మేనేజింగ్ డైరెక్టర్ బిస్మిల్లా యాసిన్,అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ్ కుమార్ రెడ్డితండ్రి నలమాద పురుషోత్తం రెడ్డి సంవత్సర విమోకము కార్యక్రమానికి హాజరైన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ న్యూస్ రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితండ్రి నలమాద పురుషోత్తం రెడ్డి సంవత్సర విమోకము కార్యక్రమానికి హాజరైన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఈ సందర్భంగా పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.

## ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తును స్వీకరించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

**అనిల్ నీకు అండగా ఉంటా, అధైర్య పడకు - ఆడే గజేందర్**



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి మరియు జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు గారి దృష్టికి తీసుకెళ్లి నిన్ను ప్రభుత్వం నుండి అదుకొనే విదంగా చూస్తా - ఆడే గజేందర్ నేడు నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ పట్టణ కేంద్రానికి చెందిన కదం అనిల్ ఇటీవలే ప్రమాదంలో గాయపడి చికిత్స చేయించుకున్న కదం అనిల్ ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం ఈ రోజు నేరడిగొండలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ గారికి దరఖాస్తు చేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ గజేందర్ అన్న నాకు దాదాపు 9 లక్షల 55 వేల ఖర్చు అయినవని మీరు ప్రభుత్వం నుండి ఆదుకోవాలని ఆడే గజేందర్ గారిని కోరారు, ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ అనిల్ నీకు అండగా ఉంటా, అధైర్య పడకు నీ బాధ నాకు తెలుసు నిన్ను! ఆర్థికంగా ఆదుకొనే విధంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,జిల్లా ఇంచార్జిమంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి నిన్ను ప్రభుత్వం నుంచి అదుకొనే విదంగా చూస్తానని ఆయన భరోసా కల్పించారు

## బీజేపీ యస్సీ మోర్చా రాష్ట్ర సన్నాహక సమావేశంలో పాల్గొన్న అజయ్



అమృత్ తెలంగాణ ఇచ్చోడ మండల న్యూస్ బిజిపి రాష్ట్ర కార్యాలయంలో యస్సీ మోర్చా సన్నాహక సమావేశం నిర్వహించారు ఈ నెల 25 వా తరికున రాష్ట్ర అధ్యక్షులు ఆత్మకూరి కాంతి కిరణ్ బాధ్యతలు స్వీకరించనున్న నేపధ్యంలో ఈ సమావేశంలో పాల్గొన యస్సి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి అజయ్ కుమార్ ఈ సమావేశంలో పాల్గొని నూతన అధ్యక్షిణికి శాల్వాతో తదితరులు పాల్గొన్నారు

## విధ్యుత్ శాఖ డిఈ మధుసూదన్ కు సన్మాణం



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 18 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామం లో గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మెట్ పల్లి డివిజన్ విధ్యుత్ శాఖ అదికారి మధుసూదన్ ఉ సహకారసంఘ చైర్మన్ అంకతి రాజన్న ,గ్రామ రైతులతో కలిసి శాలువలతో సన్మాణించి మొదటిసారి గ్రామానికి రావడం పట్ల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎఇ సతిష్ ,రాధరపు దేవదాస్, మాలేపు శంకర్, బుర్రి లక్ష్మీ నారయణ, గుడ రాజేంధర్, మాలేపు శ్రీనివాస్,కుమ్మరిపెల్లి మల్లెష్ ,కోటగిరి రమేష్ విధ్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతహిసేవకార్యక్రమంలో భాగంగా ఆశ వర్కర్లు,పట్టణ ప్రజలు మున్సిపల్ సిబ్బంది తో స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ

**స్వచ్ఛోత్సవ్ స్వచ్ఛత హీసేవ 2025.**



అమృత్ తెలంగాణ మెట్ పల్లి సెప్టెంబర్ 18: స్వచ్ఛతహిసేవకార్యక్రమంలో భాగంగా ఆశ వర్కర్లు,పట్టణ ప్రజలు మున్సిపల్ సిబ్బంది తో స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేయించినారు. ఈసందర్భంగా కమిషనర్ మోహన్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మా వీధులు చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటామని పక్క వారికి కూడా తెలియజేస్తానని నా దేశ పరిశుభ్రత మా వంతు సహాయంగా దేశంలో ముందుకు తీసుకెళ్తూ సహాయపడతారని తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని చెత్తను మురికి కాలువల్లో రోడ్లపై గాని వెయ్యమని చుట్టుపక్కల వారికి కూడా తెలియజేస్తానని ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని పరిసరాల ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలుపబ్లిక్ టాయిలెట్లను వినియోగించుకోవాలని బహిరంగ మలమూత్ర విసర్జన చేయరాదని ప్రజలు సహకరించాలని కమిషనర్ తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, మున్సిపల్ అన్ని విభాగాల అధికారులు,ప్రజలు పాల్గొన్నారు.

## చింతలపేట మాజీ సర్పంచ్ చిన్నయ్యకు పరామర్శ.



అమృత్ తెలంగాణ మెట్ పల్లి రూరల్ సెప్టెంబర్ 18: మెట్పల్లి మండలం చింతల పెట్ గ్రామ మాజీ సర్పంచ్ తోట్ల చిన్నయ్య యాదవ్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మరణించారు కాగా గురువారం ఆయనను అలాగే చిన్నయ్య యాదవ్ అన్న కొడుకు తొట్ల మహేందర్ యాదవ్ లను అఖిలభారత యాదవ మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షులు పలుమార్ మల్లేష్ యాదవ్ రాష్ట్ర కమిటీ సభ్యులు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేష్ యాదవ్ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు లక్కం మల్లేష్ యాదవ్ పరామర్శించారు. ఆయన తండ్రి మరణానికి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల అధ్యక్షుడు సంఘ గంగారాజం యాదవ్,బండారి వెంకటేష్ యాదవ్ కలుసాని రాజన్న యాదవ్ ,సుధాకర్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు రేబ్బటి రాజశేఖర్ యాదవ్,ఎట్టం మల్లేష్ యాదవ్,సతీష్ యాదవ్ డా.రాజగంగరాజం యాదవ్, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీలను ఎస్టీ జాబితా నుండి వెంటనే తొలగించాలి



బజార్ హాత్నూర్ :అమృత్ తెలంగాణ: లంబాడాలను ఎస్టి జాబితా నుండి వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో గురువారం తహశీల్దార్ శ్యాంసుందర్ కు ఆదివాసీ ప్రజలు వినతి పత్రం అందజేశారు. సుప్రీంకోర్టు తుది తీర్పు వచ్చేంతవరకు లంబాడాలకు ధృవీకరణ పత్రాలు, ఏజెన్సీ ధ్రువీకరణ పత్రాలు అందించవద్దన్నారు. లంబాడాలకు ఎస్టీ హెూదా కల్పించడం ద్వారా ఎస్టీల కోసం ప్రభుత్వం అందిస్తున్న రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగ ఉపాధ్యాయ ఉపాధి అవకాశాలలో లంబాడాలు అధిక వాటాను పొందుతున్నారని ఆవేదన చెందారు. వెంటనే ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో రాయ్ సెంటర్ ల పటేళ్లు, సర్మేడి లు మహాజన్లు దేవరీలు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ పెంచాలని తహశీల్దార్ కు వినతి

సారంగాపూర్ అమృత్ తెలంగాణ: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన పించన్ డబ్బుల పెంపు హామీని వెంటనే అమలు చేయాలని కోరుతూ మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సంధ్యారాణి కి వికలాంగుల హక్కుల పోరాట సమితి, ఎమ్మార్పీఎస్, ఆద్వర్యంలో గురువారం నాయకులు వినతి పత్రాన్ని అందజేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు పెన్షన్ దారుల విషయంలో స్పందించకపోవడం శోచనీయం అన్నారు. ఇప్పటికైనా స్పందించి ఇచ్చినా హామీలను అమలు చేయాలని లేని పక్షంలో హైదరాబాద్ మహానగరంలో జరగబోయే ఎన్నికల్లో మా సత్తా ఏంటో చూపిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక శంకర్ మాదిగ, ఎంఎస్పి అసెంబ్లీ ఇంచార్జ్ కొనిమల రాజు, వికలాంగుల మండల అధ్యక్షులు బొల్లెద రమేష్ రెడ్డి, దశరథ్, దాసరి శేఖర్, విజయలక్ష్మి సాయి, గంగమని, మాగ్బుల్, విజయలక్ష్మి, పోశెట్టి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో దుర్గా శరన్నవరాత్రుల నిర్వహణ

దుర్గా నవరాత్రి ఉత్సవాలకు జిల్లాలో పూర్తిస్థాయిలో పోలీసు బందోబస్తు ఏర్పాటు.
దుర్గ దేవి మరియు శారద దేవి ల నవరాత్రి ఉత్సవ నిర్వహణ కమిటీలతో సమన్వయ సమావేశం.
నవరాత్రి ఉత్సవాలలో డీజే లకు అనుమతులు లేవు.
మండప నిర్మాణంలో నాణ్యమైన వస్తువులను, కర్రలను, వైర్లను వినియోగించాలి.
ఈనెల 22 నుండి ప్రారంభమవుతున్న దుర్గ దేవి మరియు శారద మాత ల నవరాత్రి ఉత్సవాలు.
మండపాల వద్ద రాత్రి సమయాలలో నిర్వాహక కమిటీ సభ్యులు నిద్రించేలా చూసుకోవాలి.
పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళ కమిటీ సభ్యులు, హిందూ ఉత్సవ సమితి సభ్యులు నిర్వాహక కమిటీ సభ్యులు.



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



హాజరైన ప్రజలు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఈనెల 22వ తారీకు నుండి దుర్గాదేవి మరియు శారదా దేవి నవరాత్రి ఉత్సవాల ప్రారంభం సందర్భంగా, శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులచే స్థానిక పోలీసు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు ఏర్పాటుచేసిన సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ వన్ టౌన్, టూ టౌన్, మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని మరియు జైనథ్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని మండప కమిటీ సభ్యులు, హిందూ ఉత్సవ సమితి సభ్యులు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించబడిన సమన్వయ సమావేశం లో పాల్గొనడం జరిగింది. ముఖ్యంగా శారదాదేవిలు ప్రతిష్టించనున్న మహిళ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు. ఈ శరన్నవరాత్రులు గతంలో మాదిరిగానే భక్తిశ్రద్ధలతో సాంప్రదాయాలను పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ

సుప్రీంకోర్టు నియమ నిబంధనలకు అనుగుణంగా జిల్లాలో డీజే లకు అనుమతులు ఉండవని స్పష్టం చేశారు.

మండపాల నిర్వహణలో నాణ్యమైన వస్తువులను కర్రలను, విద్యుత్ సామాగ్రిని, వినియోగించాలని సూచించారు.

వర్షాలు ఉన్న సందర్భంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలను చేపట్టాలని సూచించారు.

ముఖ్యంగా కమిటీ సభ్యులు మండపాలలో రాత్రి సమయాలలో వ్యక్తులు నిద్రించేలా చూడాలన్నారు.

ఈ నవరాత్రి ఉత్సవాలలో పటిష్టమైన పోలీసు బందోబస్తు సెక్టార్లవారిగా, క్లస్టర్ల వారిగా విభజించి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

మహిళలకు ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 ద్వారా పోలీసు సహాయాన్ని సంప్రదించాలని సూచించారు.

ఈవ్ టీజింగ్ జరగకుండా పట్టణాల మండపాల వద్ద షీ టీం ద్వారా పర్యవేక్షించడం.

మండపాల లోనికి జంతువులు ప్రవేశించకుండా జాగ్రత్తలు పాటించాలి.

ముఖ్యంగా ప్రజలు పుకార్లను నమ్మవద్దని సూచించారు.

అర్ధరాత్రి వరకు ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా సౌండ్ బాక్సుల ఏర్పాటు చేయకుండా ఉండాలన్నారు.

మండప కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో, నియమ నిబంధనలతో ఉత్సవాల నిర్వహణ జరగాలి.

సీసీ కెమెరాల ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలి.

ప్రజలు సామరస్యతతో ప్రశాంత వాతావరణంలో శాంతిభద్రతలను కాపాడుకుంటూ శరన్నవరాత్రి ఉత్సవాల నిర్వహణ జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, హిందు ఉత్సవ సమితి అధ్యక్షుడు బొంపల్లి హనుమాన్లు, మరియు ఉత్సవ కమిటీ సభ్యులు, పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, కె ఫణిదర్, డి సాయినాథ్, ప్రణయ్ కుమార్, ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేశవపట్నంలో ఫారెస్ట్ అధికారులపై, పోలీసులపై దాడి చేసిన ప్రధాన నిందితుడి అరెస్ట్.


ఇప్పటికే ఇతనిపై 8 కేసులు నమోదు.
తప్పించుకొని తిరుగుతూ ఉండగా ఈరోజు చాకచక్యంగా పట్టుకోవడం జరిగింది.
ఇదివరకే చాలా కేసులలో కీలకంగా వ్యవహరించి తప్పించుకుని తిరుగుతున్న నిందితుడు.
16వ తారీకు సిరిచల్మా నందు బాధితుని షట్టర్ దౌర్జన్యంగా తీసివేసినందుకు ఎక్స్టార్షన్ కేసు నమోదు అరెస్టు, రిమాండ్, తరలింపు. ఇచ్చోడా సీఐ బండారి రాజు నిందితుని వివరాలు షేక్ అల్తాఫ్ (45) s/o మహమ్మద్ అలీ, కేశవపట్నం, ఇచ్చోడ.



అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి కేశవపట్నం ఫారెస్ట్ అధికారులపై పోలీసు అధికారులపై దాడి చేసిన ఘటనలో ప్రధాన నిందితుడుగా వ్యవహరించిన షేక్ అల్తాఫ్ ను ఈరోజు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఇచ్చోడ సీఐ బండారి రాజు తెలియజేశారు. ఇదివరకే 7 కేసుల నందు ప్రధాన నిందితుడుగా ఉన్నటువంటి షేక్ అల్తాఫ్ ఇన్ని రోజులు పోలీసులకు చిక్కకుండా తప్పించుకుని తిరుగుతూ ఉండగా ఈరోజు చాకచక్యంగా పట్టుకోవడం జరిగింది అని తెలిపారు. 16వ తారీకు నాడు సిరి చల్మా గ్రామంలో నేతుల నారాయణ అనే వ్యక్తి షట్టర్ను దౌర్జన్యం గా తీసివేసేందుకు ప్రయత్నించిన అందుకు బాధితుని ఫిర్యాదు మేరకు ఇచ్చోడ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా ఈరోజు అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఇతనిపై ఇచ్చోడ పోలీస్ స్టేషన్ నందు ఎక్స్టార్షన్ కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఇదివరకు నమోదైన కేసులలో హైకోర్టు ద్వారా బెల్ తీసుకువచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేసే వారి పట్ల జిల్లా పోలీస్ యంత్రాంగం కఠినంగా వ్యవహరిస్తుందని ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచిపెట్టబోదని హెచ్చరించారు. పలు కేసులలో ప్రధాన నిందితుడుగా ఉండి పోలీసులకు చిక్కకుండా తిరుగుతున్నటువంటి నిందితున్ని ఈరోజు అరెస్టు చేసి రిమాండ్కు తరలించడం జరిగింది తెలిపారు.

## 24 లక్షల 36 వేల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

వృద్ధునికి సన్మానించి చెక్కు అందజేసి
ఏ సందేహాలు ఉన్న సంప్రదించండి
మా కార్యాలయానికి ఆసుపత్రి బిల్లులు తీసుకొస్తే ప్రాసెస్
అంతా మేమె చేసుకొని మీకు చెక్కు వచ్చేలా చూస్తాము
సీఎంఆర్ఎఫ్ చెక్కులు సద్వినియోగం చేసుకోవాలి



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ బోథ్ నియోజకవర్గంలోని భీంపూర్, బజార్ హత్నూర్, బోథ్, గుడిహత్నూర్, ఇచ్చొడ, నెరడిగొండ, సిరికొండ, తలమడుగు, తాంసి మండలాల్లోని ఆయా గ్రామాలకు చెందిన 105 మంది లబ్దిదారులకు మంజూరు అయిన సీఎంఆర్ఎఫ్ చెక్కులనుబోథ్ మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ పేదింటి కుటుంబాలు ఆసుపత్రిలో చికిత్స పొందితే ఆసుపత్రి బిల్లులు ఎమ్మెల్యే కార్యాలయానికి తీసుకొస్తే అన్ని ప్రాసెస్ లు తామే చేసుకుంటామని ఎమ్మెల్యే లెటర్ తో ముఖ్యమంత్రి రిక్వెస్ట్ పంపి మీకు చెక్కు అందేలా చేస్తామని అన్నారు. ఏ సందేహాలు ఉన్నా తమకు సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# బోథ్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

## మెరుగైన సేవల కొరకే మరో నూతన భవనం కొరకు 4 కోట్ల నిధులు మంజూరు చేయించాం ఈసీజీ మిషనరీ కొరకు ఇటీవలే హెల్త్ కమిషనర్ కలవడం జరిగింది





పేషెంట్ ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : బోథ్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను బోథ్ మండల బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నాయకులతో కలిసి ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా పలు రోగులను పలకరించి డాక్టరలతో మాట్లాడి వారి ఆరోగ్య క్షేమలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో నెలకొన్న సమస్యల వివరాలను డాక్టర్ల ద్వారా తెలుసుకున్నారు. ముందస్తుగానే ఆసుపత్రిలో పరికరాల కొరకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. ఇటీవల హైదరాబాద్ లో కమిషనర్ కలిసి ఈసిజి మిషనరీ మంజూరు చేయాలని కోరడం జరిగిందని అన్నారు. వీరి వెంట మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి, మాజీ వైస్ ఎంపీపీ స్వామి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్, పార్టీ ప్రధాన కార్యదర్శి ఎలుక రాజు, యూత్ అధ్యక్షులు ప్రవీణ్, పట్టణ అధ్యక్షులు ప్రశాంత్, చంద్రమోహన్, రఫీ, ఇష్తేకార్ తదితరులు ఉన్నారు

# పలు కుటుంబాలను పరామర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్





అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్లి బోథ్ మండల కేంద్రానికి చెందిన ఫెరోజ్ ఖాన్ ఘటాన్ పడి కాలికి గాయమై ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకుని మరియు బీఆర్ఎస్ నాయకులు వినయ్ సోదరుడి కుమార్తె (4 సంవత్సరాలు) మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అనంతరం గ్రామ పంచాయతీ కార్మికుడు గంగయ్య అనారోగ్యంతో స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. వీరి వెంట వీరి వెంట మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్, పార్టీ ప్రధాన కార్యదర్శి ఎలుక రాజు, యూత్ అధ్యక్షులు ప్రవీణ్, పట్టణ అధ్యక్షులు ప్రశాంత్, చంద్రమోహన్, రఫీ తదితరులు ఉన్నారు

# విశ్వకర్మల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా-కంది శ్రీనివాస రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ అదిలాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ : మరాఠి విశ్వకర్మల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు.గురువారం ఆదిలాబాద్ పట్టణంలోని శ్రీరామచంద్ర గోపాలకృష్ణ మఠంలో జరిగిన విశ్వకర్మ జయంతి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. విశ్వకర్మల ఆలయ నిర్మాణం కోసం స్థలం కేటాయింపు విషయమై కలెక్టర్ కు సిఫారసు చేస్తానని తెలిపారు. ఆధునిక యంత్రాల వలన వండ్రంగి కుల వృత్తులు దూరమయ్యాయన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ విషయంలో తగిన ప్రాధాన్యత కల్పించే విషయంలో కృషి చేస్తానని తెలిపారు. అన్నిరంగాల్లో మరాఠి విశ్వకర్మలు అభివృద్ధి చెందాలన్నారు.కులస్తులలో అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తానన్నారు.విశ్వకర్మలకు ఏ చిన్న కష్టమొచ్చినా తన అండగా ఉంటానని తెలిపారు. అనంతరం ఆలయ మఠాధిపతి యోగానంద సరస్వతిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో గిమ్మ సంతోష్ రావు, కలాల శ్రీనివాస,సంజయ్ గుండావార్, మునిగేలా విట్టల్, లోక ప్రవీణ్ రెడ్డి, తమ్మల చందు, ఇందర్ వామన్, మినుకు నారాయణ రెడ్డి, మహేందర్,తిప్పిరెడ్డి విట్టల్ రెడ్డి, డేర్ కృష్ణా రెడ్డి, ఉమా మహేశ్వరి,గంగ మణి, రమ, విశ్వకర్మ మరాఠీ వడ్రంగి సంఘ అధ్యక్షుడు జాన్వె సంతోష్,ప్రధాన కార్యదర్శి దిలీప్, నాయకులు కయార్కర్ విలాస్, లా0డె. విలాస్,గౌకార్ హన్మాండ్లు,గౌకార్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు కలెక్టరేట్ ఎదుట నిరాహారదీక్ష

ఆదిలాబాద్ :అమృత్ తెలంగాణ: తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎన్.పీఆర్.డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 20న కలెక్టర్ కార్యాలయం ఎదుట రిలేనిరాహార దీక్షలను నిర్వహిస్తున్నట్లు ఎన్.పీఆర్.డీ జిల్లా అధ్యకుడు మెస్రం నగేష్ పేర్కొన్నారు. దీక్షలో వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. గురువారం సుందరయ్య భవనంలో సమావేశంఏర్పాటు చేసి మాట్లాడారు. 2023 డిసెంబర్ నాటికీ జనవరి లోపల వికలాంగులకు రూ.6 వేలను పింఛన్ పెంచుతామని చెప్పిన ప్రభుత్వం.. అధికారంలో వచ్చి 22 నెలలు గడుస్తున్నా పింఛన్ ఇదివరకు పెంచలేదన్నారు.ఈ నెల చివరి వరకు కొత్త పింఛన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 5% వికలాంగుల ఇందిరమ ఇల్లులు మంజూరు చేయాలని అన్నారు. 100% రాయితీ సబ్సిడీ లోన్ ప్రతి మండల కేంద్రంలో 20 యూనిట్ గా పెంచాలన్నారు.వికలాంగుల సపరేట్ శాఖ ఇవ్వాలని చదువుకున్న వికలాంగులకు బ్యాకలాగ్ పోస్టు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి అరిఫాబేగం, ఉపాధ్యక్షుడు కే ఆశన్న, సహాయ కార్యదర్శి చుక్కబోట్ల పోచన్న, కోశాధికారి కుమ్ర శత్రుఘన్ పాల్గొన్నారు.


# అబ్బా నభా ఆ కొంటె చూపుతో పడేశావ్



సుదీర్ బాబు హీరోగా నటించిన నన్ను దోచుకుందువటే సినిమా తో హీరోయిన్ గా పరిచయం అయిన ముద్దుగుమ్మ నభా నటేష్. మొదటి సినిమాతోనే మంచి పేరును దక్కించుకుంది. అందంతో పాటు మంచి నటన ప్రతిభ ఉన్న హీరోయిన్ ఇండస్ట్రీకి దొరికింది అంటూ చాలా మంది ఆ సమయంలో ఆమెపై ప్రశంసల వర్షం కురిపించడం జరిగింది. ఆ సినిమా తర్వాత తెలుగు లో వరుసగా ఆఫర్లు వచ్చాయి. చిన్నా చితకా ఆఫర్లు చేస్తున్న సమయంలో డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రామ్ హీరోగా రూపొందిన ఇస్మార్ట్ శంకర్ సినిమాలో హీరోయిన్ గా ఛాన్స్ దక్కింది. ఆ సినిమాలో మరో హీరోయిన్ ఉన్నా కూడా ఈమె డామినేషన్ క్లీయర్ గా కనిపించింది. ముద్దుగుమ్మ నభా ఇస్మార్ట్ విజయాన్ని సొంతం చేసుకుంది. ఇస్మార్ట్ శంకర్ సినిమా తర్వాత రవితేజ తో కలిసి నటించే అవకాశం దక్కించుకుంది. అంతే కాకుండా సోలో బ్రతుకే సో బెటర్ ఇంకా అల్లుడు అదుర్స్.. మాస్ట్రో ఇలా పలు సినిమాల్లో ఛాన్స్ దక్కించుకుంది. కానీ సక్సెస్ అవ్వలేక పోయింది. దాంతో ఈ మధ్య ఆఫర్లు రావడం లేదు. అయినా కూడా ఈ అమ్మడి సోషల్ మీడియా జోరు మాత్రం కంటిన్యూ అవుతోంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. అలా ఓర కంట చూస్తూ.. నాలుక బయటకు పెట్టి కవ్విస్తున్న ఈఅమ్మడిని చూస్తూ ఎవరికైనా కూడా బాబోయ్ అనిపించాల్సిందే. కొంటె చూపుతో ఈ అమ్మడు పడేస్తోంది అంటూ ఈ ఫోటో కు తెగ కామెంట్స్ వస్తున్నాయి. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ పోటో తెగ వైరల్ అవుతోంది.

# 'పాపతో పైలం'.. మాస్ ఐటమ్ సాంగ్ తో మొదలైన మ్యూజికల్ 'హంట్'..!

నైట్రో స్టార్ సుధీర్ బాబు హీరోగా నటిస్తున్న లేటెస్ట్ స్పెషల్ యాక్షన్ థ్రిల్లర్ "హంట్". 'గన్స్ డోన్ట్ లై' అనే ట్యాగ్ లైన్ తో రూపొందుతున్న ఈ సినిమాలో అతను యాక్షన్ ప్యాక్డ్ పోలీస్ ఆఫీసర్ పాత్రను పోషిస్తున్నాడు. ఇందులో 'ప్రేమిస్తే' భరత్ – సీనియర్ నటుడు శ్రీకాంత్ మేకా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'హంట్' ప్రచార చిత్రాలు మరియు టీజర్ అందరి దృష్టిని ఆకర్షించాయి. ఈ నేపథ్యంలో తాజాగా సినిమాలోని 'పాపతో పైలం' అనే ఫస్ట్ సింగిల్ లిరికల్ వీడియోని లాంచ్ చేయడంతో మేకర్స్ మ్యూజికల్ ప్రమోషన్స్ మొదలుపెట్టారు. 'పాపతో పైలం' అనేది ఎనర్జిటిక్ ఐటమ్ నంబర్ అని చెప్పాలి. ఇందులో క్రాక్ బ్యూటీ అప్సర రాణి ఐటమ్ భామగా ఆడిపాడింది. సుధీర్ బాబుతో పాటుగా శ్రీకాంత్ మరియు భరత్ కూడా ఈ పాటలో కనిపించారు. మ్యూజిక్ డైరెక్టర్ జిబ్రాన్ ఎనర్జిటిక్ కంపోజిషన్ లో వచ్చిన ఈ డ్యాన్స్ నంబర్ మాస్ ని బాగా ఆకట్టుకుంటోంది. సింగర్స్ మంగిలి మరియు నకాష్ అజీజ్ తమదైన శైలిలో హుషారుగా ఆలపించారు. గీత రచయిత కాసర్ల శ్యామ్ ఈ పాటకు లిరిక్స్ అందించారు. స్పెషల్ సెట్ లో షూట్ చేసిన ఈ పార్టీ సాంగ్ లో సుధీర్ మరియు అప్సర తమ స్టెప్పులతో డ్యాన్స్ ఫ్లోర్ ను కదిలించారు. భరత్ – శ్రీకాంత్ కూడా వీరికి సహకారం అందించారు. తన హాట్ హాట్ డ్యాన్సులతో భూమ్ బద్దల్ కొట్టే అప్సర.. ఈసారి పటాకా




సాంగ్ లో మాస్ స్టెప్స్ తో వేట సాగించింది. "హంట్" చిత్రానికి మహేష్ దర్శకత్వం వహిస్తుండగా.. భవ్య క్రియేషన్స్ పతాకంపై వి. ఆనంద ప్రసాద్ నిర్మిస్తున్నారు. అరుల్ విన్సెంట్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. వివేక్ అన్నామలై ఆర్ట్ డైరెక్టర్ గా.. ప్రవీణ్ పూడి ఎడిటర్ గా వర్క్ చేస్తున్నారు. ఇకపోతే 'ముంబై పోలీస్' అనే మలయాళ చిత్రానికి రీమేక్ గా "హంట్" తెరకెక్కుతోందని వార్తలు వస్తున్నాయి. 2013 లో పృథ్వీరాజ్ సుకుమారన్ – రెహమాన్ – జయసూర్య ప్రధాన పాత్రల్లో నటించిన ఈ మిస్టరీ థ్రిల్లర్ సూపర్ హిట్ గా నిలిచింది. ఇప్పుడు అదే చిత్రాన్ని సుధీర్ బాబు – శ్రీకాంత్ – భరత్ లతో రీమేక్ చేస్తున్నట్లు పేర్కొంటున్నారు. 'హంట్' మేకర్స్ మాత్రం ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించలేదు. టీజర్ ని బట్టి చూస్తే నిజమే అనిపిస్తోంది. ఇటీవల కాలంలో మలయాళ రీమేక్స్ తెలుగులో బాగానే వర్కవుట్ అవుతున్నాయి. మన నేటివిటీ మరియు తెలుగు ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా మార్పులు చేర్పులు చేసి హిట్టు కొడుతున్నారు. 'ప్రేమమ్' చిత్రాన్ని తెలుగుకు తగ్గట్టుగా తీసి డైరెక్టర్ చందూ మొండేటి సూపర్ హిట్ అందుకున్నాడు. త్రివిక్రమ్ శ్రీనివాస్ సహకారంతో 'భీమ్లా నాయక్' సినిమాని తెరకెక్కించి సాగర్ కె చంద్ర పర్వాలేదనిపించాడు. లేటెస్టుగా వచ్చిన 'గాడ్ ఫాదర్' సినిమా కూడా సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. దర్శకుడు మోహన్ రాజా చేసిన చేంజెస్ తెలుగు ఆడియన్స్ ని ఆకట్టుకున్నాయి. సుధీర్ బాబు "హంట్" సినిమా కూడా మలయాళ రీమేక్ అయితే.. తెలుగుకు తగ్గట్టుగా మార్పులు చేస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తుంది. ఒరిజినల్ లో లేని విధంగా 'పాపతో పైలం' వంటి మాస్ ని ఆకట్టుకునే డ్యాన్స్ నంబర్ ని పెట్టారు. మరి త్వరలోనే రిలీజ్ కాబోతున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.

# లైంగిక అవయవం గుండె లేదా మెదడు లాంటిది!


కథల విషయంలో ప్రయోగం చేయాలంటే బాలీవుడ్ యువహీరో ఆయుష్మాన్ ఖురానా తర్వాతే. విక్కీ డోనర్ మొదలు నేటి రిలీజ్ డాక్టర్ జి వరకూ అతడు ఎంచుకున్న దారి వేరు. ఇప్పుడు మేల్ గైనకాలజిస్ట్ పాత్రలో అతడు మరో ప్రయోగం చేసాడు. ఇందులో రకుల్ ప్రీత్ సింగ్ కథానాయిక. ప్రస్తుతం టీమ్ ప్రచారంలో బిజీబిజీగా ఉంది. ఓ ఇంటర్వ్యూలో రకుల్ ప్రీత్ సింగ్ వ్యాఖ్యలు ఇప్పుడు కలకలం రేపుతున్నాయి. డాక్టర్ జి మూవీ ప్రారంభం నుండి హెడ్ లైన్స్ లో నిలుస్తోంది. ఈ సినిమా కాస్టింగ్ కథాంశం సహా ప్రతిదీ చర్చనీయాంశమయ్యాయి. ముఖ్యంగా దాని కథ లో మ్యాటర్ ప్రతిసారీ చర్చకు వస్తోంది. భారతదేశంలో మగ గైనకాలజిస్ట్ పాట్లు ఎలా ఉంటాయనేదే ఈ సినిమా కాన్సెప్ట్. ఇది ఒక రకంగా యుక్తవయస్కుల లోగుట్టును ధైర్యంగా వివరించే ప్రయత్నం.



ఆయుష్మాన్ ఖురానా– రకుల్ జంటగా నటించిన ఈ చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. అందాల కథానాయిక రకుల్ ప్రీత్ సింగ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ .. యుక్తవయసులో మగ గైనకాలజిస్ట్ వద్దకు వెళ్లడానికి సిగ్గుపడ్డట్లు వెల్లడించింది.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# బ్లాక్ బికినీలో భగభగ మరిగించిన రష్మిక



గత కొద్దిరోజులుగా రష్మిక మందన ఒంటరి దీవుల విహారం సంచలనంగా మారింది. అయితే ఈ విహారం ఒంటరిగానా జంటగానా? అనేదే అందరి సందేహం. అక్కడ ఒంటరిగా విహారం చేయడం లేదని తనతో పాటే ఒక ప్రముఖ యువహీరోతో జంటగా షికార్ చేస్తోందని గుసగుసలు వేడెక్కిస్తున్నాయి. అతడు ఉపయోగించిన సన్ గ్లాసెస్ నే తాను కూడా ధరించడంతో బాలా కుమారి ఇట్టే దొరికిపోయింది. విమానాశ్రయంలో వెళ్లేప్పుడు విడివిడిగా కనిపించినా మాల్దీవుల నుంచి లోన్ లీ ఫోటోలు షేర్ చేసినా కానీ ప్రస్తుతం ఈ భామ వ్యవహారాలపై ఎవరికీ నమ్మకం కుదరడం లేదు. ఎవరి సందేహాలు వాళ్లకు ఉన్నాయి. రష్మిక నుండి విటమిన్ సీ రోజువారీ మోతాదుకు సంబంధించిన టోన్డ్ ఫోటోలు ఇప్పుడు వైరల్ గా మారుతున్నాయి. రష్మిక గత వారం మాల్దీవుల బీచ్ నుంచి అరుదైన ఫోటోలను షేర్ చేస్తోంది. కొద్దిసేపటి క్రితం మరో రెండు ఫోటోలను పోస్ట్ చేసింది. రష్మిక నల్లటి టూ–పీస్ లో ధడ పుట్టించింది. బికినీ బాడీని కవరప్ చేస్తూ పైన నార చొక్కా ధరించింది. ఎండలో అందమైన అల్లికతో ఉన్న హ్యాట్ ని ధరించింది. వీటన్నిటికీ మించి రష్మిక అలా కాలిపై కాలు వేసుకుని కూచున్న తీరు యువతరాన్ని ఆకర్షించింది

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com